**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ బి.శివ శంకర రావు**

**సి.ఎం.ఎ ఎం.పి.నెంబరు.97/2015 మరియు**

**సి.ఎం.ఎ.నెంబరు.10/2015**

**తీర్పు: ( గౌరవనీయ న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా )**

హిందూ వివాహ చట్టం, 1955 సెక్షన్ 28 క్రింద (క్లుప్తంగా చట్టం) ఈ సివిల్ మీస్ లెనియస్ అప్పీలు ప్రాజ్ఞులు సీనియర్ సివిల్ జడ్జి, కందుకూరు, హెచ్.ఎం.ఓ.పి.నెం.88/2011 న జారీ చేసిన డిక్రీ మరియు ఉత్తర్వు వలన వ్యధితురాలైన పిటిషనరు–భార్య దాఖలు చేసినది.

విడిచి పెట్టి వెళ్లిపోవుట మరియు క్రూరత్వముల ఆధారముగా, విడాకుల డిక్రీ మంజూరు చేయుట ద్వారా వివాహము రద్దు చేయుట కొరకు చట్టంలోని సెక్షన్ 13(1)(ఐఎ) మరియు (ఐబి) క్రింద పిటిషనరు–భార్య వేసిన పిటిషన్ను పైన పేర్కొన్న ఉత్తర్వు ద్వారా కందుకూరు, సీనియర్ సివిల్ జడ్జి కొట్టివేసెను.

**2.** రాజీ షరతులకు లోబడి, సి.ఎం.ఎ. పరిష్కరించవలెనని, సి.పి.సి. సెక్షన్ 151తో చదువబడు ఆర్డర్ XXIII రూల్ 3 క్రింద, అడ్మిషన్ దశలో సి.ఎం.ఎ.ఎమ్.పి.నెం.97/2015 దాఖలైనది. పిటిషనుతో పాటుగా, పిటిషనరు మరియు ప్రతివాది విడిపోయి బ్రతకాలని నిర్ణయించుకున్నట్లుగా పేర్కొనుచూ,రాజీ మెమో దాఖలు చేయబడినది. మరియు రాజీ షరతులలో విడాకులు డిక్రీని అనుమతిస్తూ వివాహమును రద్దు చేయవలెనని కోరెను.

**3.** వ్యాజ్యంను విచారణకు తీసుకున్నప్పుడు ఇద్దరు కక్షిదారులు హాజరుగా ఉన్నారు మరియు వారి న్యాయవాదులు కక్షిదారులను గుర్తించినారు. తాము పరస్పర సమ్మతితో వివాదాన్ని పరిష్కరించుకున్నట్లు మరియు, రాజీ మెమో షరతులకు లోబడి, విడాకుల డిక్రీని అనుమతించుట ద్వారా వివాహ రద్దును కోరుతున్నట్లు, కక్షిదారులు పేర్కొనినారు.

**4.** పిటిషన్ను బలపర్చ్యుచూ, దాఖలు చేసిన ప్రమాణ పత్రములో పేర్కొన్న కారణముల దృష్ట్యా అభ్యర్ధించునట్లుగా సి.ఎమ్.ఎ.ఎమ్.పి. అనుకూలంగా పరిష్కరించబడినది. ఆ క్రమంలో, రాజీమెమో షరతులలో వివాహ డిక్రీని అనుమతించుట ద్వారా, ప్రతివాదితో పిటిషనరు వివాహమును రద్దు చేస్తూ సి.ఎమ్.ఎ. నెంబరు.10/2015 పరిష్కరించబడినది.డిక్రీతో పాటుగా రాజీ మెమో భాగమై ఉండును.

**5.** ఆ క్రమంలో, ఏవైనా ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉన్నట్లైతే అవి ముగించబడినవి. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఆర్. సుభాష్ రెడ్డి.

ఫిబ్రవరి 6, 2015.